మూడుచింతలపల్లిలో ఓ హోటల్‌లో దోశలు వేస్తూ వినూత్న ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, పక్కన బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

ప్రచారంలో భాగంగా ఓ వృద్ధురాలికి దండంపెట్టి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, పాల్గొన్న అభ్యర్థి రాగిడి

కాంగ్రెస్, బీజేపీలను నమ్మేది లేదు

- ప్రజా సమస్యలు పట్టని కాంగ్రెస్
- మాయమాటలు చెబుతున్న బీజేపీ
- కాంగ్రెస్ పాలనలో కరువు తాండవం
- మూడుచింతలపల్లిలో జోరుగా ప్రచారం
- పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



బీఆర్ఎస్‌లో చేరుతున్న మహిళకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు నవీన్‌గౌడ్, బద్రుద్దీన్



వెంకటాపురం డివిజన్‌లోని ఓ కమ్యూనిటీ హాల్‌లో నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

శామీర్‌పేట, మే 2: కాంగ్రెస్,బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 నెలలు గడిచిపోతున్నా ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపన పోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కారువు తాండవం చేస్తుండగా మోదీ మాయమాటలకే సరిపోతున్నాడన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన సంబండ వర్గాలు సంతోషంగా ఉన్నారని, నేడు రైతాంగం మొదలుకుని కూలీలు సైతం కష్టాలు పడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి తెలంగాణకు పూర్వవైభవం తేవచునన్నారు. ఓటర్లు ఇప్పటికైనా చైతన్యవంతులై బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. మూడుచింతలపల్లిలో ఎంపీ అభ్యర్థి రాగిడితో కలిసి జిల్లా అధ్యక్షుడు రాజు, ఎమ్మెల్యే మల్లారెడ్డిలు దోశలు వేసి వృద్ధులు, రైతులను ఆప్యాయంగా పలకరించి వారి కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం అలియాబాద్‌లోని సీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో మేడ్చల్ మండల బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ నెల 4న మేడ్చల్‌లో జరగబోయే వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోను జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, ఎంపీటీసీ నాగరాజు, డైరెక్టర్లు బావుసింగ్, భిక్షపతి, మాజీ సర్పంచ్‌లు రవి, ఆంజనేయులు, విష్ణువర్ధన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అనిల్‌రెడ్డి, గ్రామీణ ప్రాంతాల అధ్యక్షుడు నీరజ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సంతోష్‌రెడ్డి, భూమేశ్‌గౌడ్, రాములునాయక్, మురళిగౌడ్, గోపాల్, రమేశ్, సురేశ్‌గౌడ్, స్వామి, బాబుచారి, తదితరులు పాల్గొన్నారు.

- **మల్కాజిగిరి, మే 2:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు తథ్యమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం వెంకటాపురం డివిజన్ సత్యసాయి కమ్యూనిటీ హాల్‌లో కార్పొరేటర్ సబితాకిశోర్ ఆధ్వర్యంలో నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ ప్రతిపక్షాలు గోబెల్ ప్రచారం చేస్తున్నాయని, వాటిని నాయకులు, కార్యకర్తలు గట్టిగా తిప్పికొట్టాలని సూచించారు. ఆరు గ్యారెంటీలను అమలుచేయడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రజా సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అమలుచేసందనారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, అనిల్‌కిశోర్, అంజయ్య, శంకర్, సంపత్, మహేందర్, వెంకటస్వామి, అనంత్, రమేశ్, ముత్యాలు, దేవుడు, విశాల్, సాయి, జనార్దన్, నరేష్, రాజేష్, రామ్, వసుంధర, అమృత, రమాదేవి, రాజు తదితరులు పాల్గొన్నారు.
- **చర్లపల్లి:** ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ పరిసర కాలనీలు, ఏఎస్‌రావునగర్ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగర్జుననగర్ కాలనీ, శివసాయినగర్ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకుడు మహేశ్‌గౌడ్ ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాయకులు బాల్‌రాజు, మణెమ్మ, లక్ష్మీనారాయణ, రహీం, శిరీషారెడ్డి, రహీం, శోభారాణి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభు, దాసు, గిరి, రాజిరెడ్డి, హరి నాథ్ రెడ్డి,రాజు, తిరుమల్లయ్య, రమేశ్‌చారి, ఆనంద్‌చారి, శ్రీనివాస్‌రెడ్డి,రాజేశ్వర్‌రెడ్డి, జయకృష్ణ పాల్గొన్నారు.
- **రామంతాపూర్:** రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న నాగేశ్వర్‌రావు పలువురు నాయకులు, కార్యకర్తలతో కలిసి సాయికృష్ణానగర్ కాలనీ,సాయివెంకటకాలనీ,కేసీఆర్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఇన్‌చార్జీ జహీంగీర్, మధుసూదన్‌రెడ్డి,సంపత్‌రావు,శ్రీనివాస్‌రెడ్డి,చాంద్‌పాష,కొప్పు నర్సింగ్‌రావు,జహాంగీర్,శ్రీకాంత్‌గౌడ్,డాన్‌శీను,శంకర్,మందపాటి శ్రీనివాస్‌రెడ్డి,మనీశ్,సాగర్,వెంకటేశ్‌చారి,రవి, శీను,ఆనంద్ యాదవ్,టోని,ఆపిల్,శ్రీనివాస్,రామచంద్రాచారి,గోపీచారి, వి. శ్రీనివాస్‌రెడ్డి,సంధ్య, మంజుల,జానకి,రాధమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.
- **మల్లాపూర్:** ప్రచారంలో భాగంగా కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి గురువారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ ఎస్వీనగర్ కాలనీల్లో నాయకులతో కలిసి ఇంటింటికి కారు గుర్తుకు ఓటు వేయాలంటు ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహిళా నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా మీర్‌పేట్ హెచ్ బీకాలనీ డివిజన్ తిరుమలనగర్, తిరుమలనగర్ ఎక్స్‌టెన్షన్ కాలనీల్లో కార్పొరేటర్ జె. ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డిలు బీఆర్ఎస్ నాయకులతో కలిసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు.
- **మల్కాజిగిరి:** టెంపుల్ అల్వాల్‌లోని కాలనీలలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడిఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మల్లేష్‌గౌడ్, లింగారెడ్డి, హనుమంతు, మహేష్, రాజు, యాదగిరి గౌడ్, నందిని, శ్రీమతి రెడ్డి, రేణుక తదితరులు పాల్గొన్నారు.
- **నేరేడ్‌మెట్:** వినాయకనగర్ డివిజన్‌లో ఇంటింటికి తిరుగుతూ ఎంపీ అభ్యర్థి రాగిడిని గెలిపించుకోవాలని నియోజకవర్గం ఇన్‌చార్జి పరశురాంరెడ్డి ప్రచారం చేశారు.
- **కాప్రా:** ఓల్డ్‌కాప్రా, ఎస్‌టీ కాలనీ, యాదవబస్తీ, సాయిప్రియ కాలనీ, మహ్మదీయకాలనీల్లో జరిగిన ప్రచారంలో స్థానిక నాయకులు మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సరిత అనే మహిళ తిరిగి బీఆర్ఎస్‌లో చేరడంతో ఆమెకు పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నవీన్‌గౌడ్, బద్రుద్దీన్, భాస్కర్‌గౌడ్, గిల్బర్ట్, ఎన్. మహేష్, కొప్పులకుమార్, కొండల్‌గౌడ్,ఇంద్రయ్య, చందు, సరోజ, సారా మాధురి, సుజాత, సరిత పాల్గొన్నారు.
- **పీర్జాదిగూడ:** బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా గురువారం కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు రవీందర్, నాయకులతో కలిసి పలు డివిజన్లలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

పాన్నాల్‌లో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

శామీర్‌పేట: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శామీర్‌పేట మండలం పాన్నాల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పర్యటించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని గురువారం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ మౌళిక, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి ప్రభాకర్, గ్రామ అధ్యక్షుడు రమేశ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులతో ప్రచారంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

రామంతాపూర్ కేసీఆర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.

అల్వాల్ డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్నా కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి



బండ్లగూడలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు

పీర్జాదిగూడలో ఓటును అభ్యర్థిస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి, నాయకులు



ఏఎస్‌రావునగర్ డివిజన్ జమ్మిగడ్డలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సింగిరెడ్డి శిరిషాసోమ శేఖర్‌రెడ్డి

పాన్నాల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పార్టీ అధ్యక్షుడు శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే మల్లారెడ్డి.

నాచారం ప్రచారంలో ఓటర్లకు కరపత్రం ఇచ్చి ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి నుంచి చీర్యాల్ ఆలయ బ్రహ్మోత్సవాలు

కీసర, ఏప్రిల్ 2: చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఈనెల 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు 16వ వార్షికోత్సవం బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్ తెలిపారు.

రేపు ఎడ్యుకేషన్ లోన్ మేళా

ఉప్పల్, మే 2 : అబ్రాడ్ డ్రీమ్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిలా ఆధ్వర్యంలోఎడ్యుకేషన్ లోన్ మేళా నిర్వహిస్తున్నట్లు బ్రాంచ్ మేనేజర్ సౌమ్య తెలిపారు. శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన విద్యార్థులకు పది రోజుల్లో విద్యా రుణం మంజూరు చేస్తామన్నారు. యూకేలో చదువుకోవడానికి దరఖాస్తు చేసుకునే పది మందికి విజేతలకు ఉచిత విమాన టికెట్‌లను అందిస్తామని అబ్రాడ్ డ్రీమ్ కన్సల్టెన్సీ నిర్వాహకులు తెలిపారు. వివరాల కోసం హబ్సిగూడ స్ట్రీట్ నం 8లోని అబ్రాడ్ డ్రీమ్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్‌ను, 9154684857 నంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

5న ఉచిత కంటి వైద్య శిబిరం

రామంతాపూర్, మే 2: మెడీ ఐకేర్ సౌజన్యంతో రామంతాపూర్‌లో ఈ నెల 5న విశాల్ మెఘామార్టు కాంప్లెక్స్ లో నిర్వహించే ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రామంతాపూర్ సనాతన వైదిక బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు పాలపర్తి లక్ష్మినారాయణ తెలిపారు.వివరాలకు 9297003424 కు సంప్రదించాలన్నారు.

శ్రీరంగవరం గ్రామ బీఆర్ఎస్ నూతన కమిటీ ఎన్నిక

మేడ్చల్ రూరల్, మే 2: మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామ బీఆర్ఎస్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీ అధ్యక్షుడుగా కొర్వి బాల్‌రాజ్, ఉపాధ్యక్షులుగా అశోక్, రవి, ప్రధాన కార్యదర్శిగా శంకర్, కార్యదర్శిగా మాధవరెడ్డి, ట్రెజరర్‌గా సత్యనారాయణ, వర్కింగ్ ప్రసిడెంట్‌గా జనార్దన్‌గౌడ్, కన్వీనర్లుగా బాలకృష్ణ, కుమార్, సలహాదారులుగా రంగారెడ్డి, రాములు, రాజిరెడ్డి, బాలేష్, చంద్రశేఖర్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా భిక్షపతి, యూత్ అధ్యక్షుడుగా దాది వినోద్, ఉపాధ్యక్షుడుగా అనిల్, ప్రధాన కార్యదర్శిగా వినోద్, కార్యదర్శిగా రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వైస్ ఎంపీపీ వెంకటేష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు రఘుపతిరెడ్డి, వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకులు రాజమల్లారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సంజీవ, శేఖర్‌రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగవరం గ్రామ బీఆర్ఎస్ నూతన కమిటీ సభ్యులు

షాపింగ్‌కు వెళ్లిన మహిళ అదృశ్యం

ఘట్‌కేసర్,మే2: మహిళ అదృశ్యమైన ఘటన పోచారం పోలీస్టేషన్ పరిధిలోని జోడిమెట్లలో జరిగింది. సీఐ రాజు కథనం ప్రకారం.. అనిత,కృష్ణ భార్యభర్తలు. జీవనోపాధికోసం పోచారం మున్సిపాలిటీ జోడిమెట్ల వద్ద గల ఓ ప్రైవేటు వసతిగృహంలో పని చేస్తున్నారు. భార్య అనిత ఈనెల 1న షాపింగ్‌కు వెళ్లివస్తానని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి ఇప్పటి వరకు తిరిగి రాలేదు. దీంతో భర్త కృష్ణ ఆమె కోసం వెతికగా ఆచూకీ లభించలేదు. దీంతో ఆయన గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తప్పిపోయిన మహిళ పింక్ కలర్ టాప్,బ్లాక్ ప్యాంటు,బ్లాక్ చున్ని ధరించి తెలుగు,మరాఠి భాషలు మాట్లాడుతుందని బాధితుడు పోలీసులకు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలన

శామీర్‌పేటలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలన అధికారిని డాక్టర్ ప్రియాంక శుక్లా

శామీర్‌పేట, మే 2: లోక్‌సభ ఎన్నికల నిర్వహణ ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలన అధికారి డాక్టర్ ప్రియాంక శుక్లా ఐఏఎస్ సూచించారు. శామీర్‌పేట మండలంలోని పోలింగ్ కేంద్రాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఆర్ఐ కుమార్, బీఎల్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

14వ డివిజన్ అధ్యక్షుడిగా జావిద్‌ఖాన్

పీర్జాదిగూడ, మే2: పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు బండారి రవీందర్ ఆధ్వర్యంలో గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించి నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా స్థానిక పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చించి డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా జావిద్‌ఖాన్, ఉపాధ్యక్షులుగా అక్కల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా మల్లం వెంకటేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంద మల్లేష్, సలహాదారులుగా కర్రె కుమార్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి, డివిజన్ల ప్రతినిధుల, నాయకులకు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ప్రతినిధులకు మేయర్ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల సంక్షేమ బీజేపీ కృషి..

అల్వాల్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల

చర్లపల్లి,/ రామంతాపూర్/మల్కాజిగిరి, మే 2: ప్రజా సంక్షేమానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనే సంక్షేమ పథకాలు అమలు చేసిందని ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం అల్వాల్‌లో ఈటల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ కక్కి రేణి చేతన హరీశ్ హబ్సిగూడ డివిజన్ పరిధిలోని సాయిచిత్రానగర్ రవీంద్రనగర్ ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని చర్లపల్లి సీరిగార్డెన్‌లో ఉప్పల్ నియోజకవర్గం గిరిజన సమ్మేళనంకు బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం పురోగాభివృద్ధి సాధించేందుకు మోదీ ఎంతో కృషి చేస్తున్నారని, ముఖ్యంగా గిరిజనుల సంక్షేమానికి ఆయన చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. ఎన్నికల్లో బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

పార్లమెంట్ ఎన్నికల్లో... విజయం మనదే



మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన కార్పొరేటర్లు మేక లలితాయాదవ్, రాంచందర్

జవహర్‌నగర్,మే 2: తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గురువారం జవహర్‌నగర్ కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం మనదేనని, కార్యకర్త లు సమన్వయంతో పనిచేస్తే అత్యధిక సీట్లు సాధిస్తామన్నారు. కరువును తీసుకువచ్చిన కాంగ్రెస్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, క్షేత్రస్థాయిల్లో ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రభుత్వతీరును ఎండగట్టాలని అన్నారు. కార్పొరేటర్లు మేక లలితాయాదవ్, గండి రాంచందర్ మర్యాదపూర్వకంగా కలిసి, సంస్థగతంగా పార్టీ పరిస్థితిని వివరించారు.

మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

కీసర, ఏప్రిల్ 2: మండల పరిధి తిమ్మాయిపల్లి గ్రామంలోని నర్సరీని ఎంపీడీవో గ్యామా గురువారం సందర్శించారు. మొక్కల సంరక్షణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

చలివేంద్రం ప్రారంభం

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం మున్సిపాలిటీ పరిధిలో స్వాతి ఎంటర్‌ప్రైజెస్ అధినేత సాయి పవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం చైర్మన్ చంద్రారెడ్డి ప్రారంభించారు.

చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య

జవహర్‌నగర్, మే 2: చెన్నాపురం చెరువులో గుర్తు తెలియని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ చెన్నాపురం చెరువులో గురువారం మధ్యాహ్నం సుమారు 25ఏండ్ల వయసు గల యువకుడు చెరువు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని బటయకు తీశారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ దవాఖానాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

చర్లపల్లి, మే 2: నిరుద్యోగ యువత కోసం ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టెక్ మహీంద్రా ఫౌండేషన్ క్యాడర్ ప్రతినిధి నాగరాజు పేర్కొన్నారు. కమలానగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఎంఎస్ ఆఫీస్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, కమ్యూనికేషన్ ఇంగ్లీష్, ఇంగ్లీష్ టైపింగ్, సాఫ్ట్ స్కిల్స్, టాలీ, ఇంటర్వ్యూ స్కిల్స్ కోర్సుల్లో నాలుగు నెలల పాటు శిక్షణ ఇస్తున్నామన్నారు.10వ తరగతి పాసై ఇంటర్, డిగ్రీ పాస్, ఫెయిల్ అయిన అభ్యర్థులు అర్హులని, 18నుంచి 27సంవత్సరాల్లోపు నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలని వివరాలకు ఫోన్ నెం 9100056583, 8885 512037ను సంప్రదించి ఈనెల 4వ తేదీలోపు పేర్లను నమోదు చేసుకొవాలని ఆయన సూచించారు.

పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శిగా సామల నర్సింహ నియామకం

నర్సింహకు నియామక పత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు గణేశ్

శామీర్‌పేట, మే 2 : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శిగా అలియాబాద్ గ్రామానికి చెందిన సామల నర్సింహనునియమించారు. ఈ మేరకు గురువారం జిల్లా అధ్యక్షుడు చిట్టిమిల్ల గణేష్ నేత నియామక పత్రాన్ని అందజేశారు. పద్మశాలి సంఘం అభ్యర్థి, సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని కోరారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ పద్మశాలి కుటుంబ సభ్యులకు సేవకుడిగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోడూరి అశోక్, పడిగే రవి, విజయ్‌కుమార్, గోపాల్, నవీన్, వెంకటేశ్, పద్మశాలి సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తా..ఆదరించండి

కీసర ప్రధాన చౌరస్తాలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతమహేందర్‌రెడ్డి

చర్లపల్లి/కీసర/ఘట్‌కేసర్,మే2: ఘట్‌కేసర్, కీసర మండల కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి,వజ్రేష్‌యాదవ్, మ